మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# చతికిల పడ్డ వ్యవసాయం



అల్వాలలో నెలరోజుల క్రితం నాటిన ఎదుగుదలకు నోచుకోని వరిపైరు

- సలహాలు లేక నాట్లువేసి నెలరోజులు అయిన పెరగని వరిపైరు
- మూడు నెలలుగా మండల వ్యవసాధికారి పోస్టు ఖాళీ
- మండలం వైపు కన్నెత్తి చూడని ఇంఛార్జ్ మండల వ్యవసాయాధికారి
- అన్నదాతల్లో మొదలైన అలజడి

**పెద్దమందడి,జనవరి 14 ప్రభాతవార్త:** వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణన్ని పెంచి లాభసాటి వ్యవసాయంగా మార్చేందుకు ఉచిత విద్యుత్, సాగునీరు,రైతు బంధు, రైతుభీమా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇస్తున్నప్పటికీ పెద్దమందడి మండలంలో మండల వ్యవసాయ అధికారి పోస్టు గత 3నెలలుగా ఖాళీగా ఉండడంతో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు పంటల సాగుపై సలహాలు సూచనలు ఇచ్చేవారుల లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండలంలోని అల్వాల, మోజర్ల, జగత్పల్లి తదితర గ్రామాల్లో గత డిసెంబర్ 15వరకే రైతులు వరి నాట్లు పూర్తి చేసినప్పటికీ నెలరోజులు కావస్తున్న వరి పైరులో ఎలాంటి ఎదుగుదలకనిపించకపోవడంతో రైతులు లబోదిబోమంటు న్నారు. నాటు వేసిన సమయంలో వరి పైరు ఎలా ఉందో నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ కూడా అలాగే ఉందని పైరులో ఎదుగుదల లేకపోవడం వల్లపురుగుల మందు షాపుల్లో యజ మానులు సూచించిన మందులను సైతం తెచ్చి పిచికారి చేసినప్ప టికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయశాఖ ద్వారా తగు సచనలు చేసే వారు లేక రైతుల పంట పొలాలకు చీడపీడల నివారణ చర్యలకై సలహాలు అందడం లేదని రైతులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం 317జీవోలో భాగంగా ఇకంకడ పనిచేస్తున్న ఏవో మల్లయ్య మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్‌పూర్ మండలానికి బదిలీ కాగా పెద్దమందడి మండలానికి భువనగిరి నుండి సంతోషి అనే మహిళ మండల వ్యవసాయ అధికారిని గా బాద్యతలు తీసుకొని 6నెలల పాటు పనిచేసి మళ్లీ ఆమె కూడా భువనగిరి కి బదిలీ కావడంతో పెద్దమందడి ఏఓ పోస్టుకు ఖాళీ ఏర్పడింది. దీంతో వనపర్తి మండల వ్యవసాయఅధికారి కురుమయ్యను ఇన్చార్జీ ఏఓ గా బాద్యతులు ఇచ్చారు. కానీ ఆయన కూడా పెద్దమందడి మండలంలో పర్యటించకపోవడంతో రైతుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది కనీసం చుట్టపుచూపుకైనా మండలానికి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మండల వ్యవసాయ అధికారిని నియమించి రైతులను ఆదుకోవాలి



మండలంలో వ్యవసాయ అధికారి లేకపోవడం వల్ల వ్యవసాయశాఖ తరుపున రైతులకు సూచనలు సలహాలు ఇచ్చేవారు లేక రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. అల్వాల గ్రామంలో వరి నాట్లు వేసి నెలరోజులు కావస్తున్న వరి పైరులో ఎలాంటి పెరుగుదల లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని గ్రామంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారని పంటలో పెరుగుదల లేకపోవడంతో పురుగుల మందుల దుకాణాలకు వెళ్లి వేలరూపాయలు ఖర్చు చేసి రసా యనిక ఎరువులు వేస్తున్నప్పటికీ పంటలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అల్వాల గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

— కుప్పిరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి, రైతు అల్వాల

# ఘనంగా భోగి సంబరాలు

▸▸ రంగవల్లులతో కళకళలాడిన ఇంటి ఆవరణలు ▸▸ భోగి మంటలతో సంబరాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 14 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం సంక్రాంతి భోగి పండుగ సంబరాలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇళ్ళ ముందు రంగురంగుల రంగువల్లికలతో మహిళలు ముగ్గులు వేసి ఇంటి ఆవరణలను సర్వాంగ సుందరంగా అలంక రించారు. ముగ్గుల మద్య బొడ్డెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక వంటకాలు చేసి పండులను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. నువ్వుల రొట్టెలు చేసి భగవంతుడికి నైవేద్యంగా సమర్పించారు. సాయం కాలం చిన్నారి బాలబాల్లినఎరేగుపండ్లు, పూల శనగలు, పైసలతో చిన్నారుల తలపై పోశీ ఆశీర్వదించారు. ఆడపడ చులంతా పుట్టిళ్ళకు తరలిరావడంతో ప్రతి ఇల్లు వారితో కళకళలాడింది. నేటితో కష్టాలు బాధలు భోగిమంటల్లో పీడలన్నీ మటు మాయం కావాలని కొత్త అందాలు సంతోషాలు వెల్లివిరుస్తూ భోగభోగ్యాలు జీవితాల్లోకీ తీసుక ౹రావాలని కోరుకుంటూ చెరుకులోని తీయదనం పాలలోని తెల్లదను పతంగులలోని రంగుల ఆనందం కలిసి ప్రపంచ వ్యాప్తంగా శాంతి సుఖసంతోషాలతో జీవితాలు వెలిగిపోవాలని ప్రజలు కోరుకుంటూ ఇంటివాకిలిలో రంగుల హరివిల్లులు మిరుమిట్లు కొలిపేలా రకరకాల ముగ్గులతో ఆడపడుచులు ఇంటిని అలంకరిస్తూ భోగి పండు గను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమ తులను అందజేశారు. గ్రామాల్లో ఇండ్ల మందు రంగు రంగుల హరివిల్లులు దర్శనమిస్తు ముచ్చట గొలిపేలా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.



వివరాలు 4లో..

భోగి సంబురాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

**కల్వకుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీఠ వేస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య భద్రతను అందిస్తుందని, ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన భగవంతుకు మంజూరైన రూ.17వేలు, ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వి.చంద్రశేఖర్‌కు మంజూరైన రూ.23వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ పేదల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధానిలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన పేదలకు మెరుగైన వైద్యం అందింస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎమ్మెల్యే క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడాకారులకు అన్ని రకాల సంబంధించిన క్రీడలకు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి యువకుడు విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డిలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గతంలో క్రీడారంగంలో ఎంతో నైపుణ్యం ప్రదర్శించేవారు. కబడ్డి క్రీడలను గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా క్రీడాకారులు ఉండేవారని, ప్రతి ఒక్క యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రీడల వల్ల మనకు శారీరకంగా, మానసికంగా దృఢత్వ లభిస్తుందన్నారు. క్రీడల ద్వారా కొన్ని ఉద్యోగాల అవకాశాలు కూడా రావచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కబడ్డితోపాటు క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువ నైపుణ్యత ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన చేయాలని అన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు సోదరభావంతో కలిసి మెలిసి క్రీడలను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాజిద్, ఎంపిటిసి మునెన్న, మల్దకల్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఇది అసలైన సంక్రాంతి

- గతంలో పండగ రోజు కూడా తాగునీళ్లు దొరకలె
- పంటలు ఎండిపోయి పండుగ చేసుకోని దుస్థితి
- నేడు కరెంటు, నీళ్లు కష్టాలు లేవు
- అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నరు: పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ స్టేడియంలో ఉత్సాహంగా కైట్ ఫెస్టివల్
- చిన్నారులతో కలిసి పతంగులు ఎగురవేసిన మంత్రి





కైట్ ఎగుర వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి14,ప్రభాతవార్త:** నేడు సంక్రాంతి పండుగలా ఉందని, సకల జనులు సంతోషంతో ఉన్నారని, గతంలో పండగ పూట కూడా తాగునీరు దొరకని దుస్థితి ఉన్నదని పర్యాటక



శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గుర్తుచేశారు. మహబూబ్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌కు మంత్రి హాజరయ్యారు. చిన్నారులు, యువకులు, వికలాంగుడితో కలిసి మంత్రి కైట్ ఎగురవేసి ఉత్సాహపర్చారు. గతంలో నీళ్ల లేక పంటలు ఎండిపోయి కనీసం పండగలు కూడా సంతోషంగా జరుపుకోని దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. కానీ తెలంగాణలో కులవృత్తులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చాలా గర్వంగా ఉందన్నారు. విద్యా వైద్యం రంగాలు చాలా అభివృద్ధి చెందాయన్నారు. మహెమూద్ అలీ అనే వికలాంగుడి వద్దకు వెళ్లి కైట్ ఎగురవేయించారు. స్టేడియంలో యువకులు, చిన్నారులు, పట్టణ ప్రజలు సంతోషంగా, అంగరంగ వైభవంగా పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు మంత్రి స్టేడియంలో కలియతిరిగారు. సమీపంలో జరుగుతున్న నక్లెస్ రోడ్డు పనులకు అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. స్టేడియం నుంచి నక్లెస్ రోడ్డుకు వెళ్లేందుకు వీలుగా బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అక్కడి నుంచి బండమీది పల్లికి చేరుకున్న మంత్రి గొల్లబండ తండాలో సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించారు. ఉత్సాహంగా ట్రాక్టర్ నడిపారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్లు లక్ష్మీయాదగిరి గౌడ్, కిశోర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజు, ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు సుభాష్, అంబునాయక్, నరేష్,రాజు, రవి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కానాయపల్లిపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం

- బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎగ్గని నరసింహులు, కాటం ప్రదీప్ కుమార్ గౌడ్
- 3వ రోజు కొనసాగిన రాచాల ఆమరణ నిరాహార దీక్ష
- దీక్షకు మద్దతుగా ధర్నా నిర్వహించిన బీజేపీ, కాంగ్రెస్,బీఎస్పీ





**వనపర్తి ప్రతినిధి,జనవరి14 ప్రభాతవార్త:** కానాయపల్లి శంకరం సముద్రం నిర్వాసితులపై ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని బీజేపీ కాంగ్రెస్ నాయకులు ఎగ్గని నరసింహులు, కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శనివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 3వ రోజు కొనసాగింది. ఈ దీక్ష శిబిరానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు హాజరై సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ప్రారంభించి 18ఏళ్లైన నేటికి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ విషయమై ఎమ్మెల్యే పట్టించుకోకపోగా కనీసం జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి కూడా పరిష్కారానికి చొరవచూపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పదిమంది బాగుకోసం తమ సర్వస్వాన్ని పోగొట్టుకున్న నిర్వాసితులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం మంచిదికాదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై కనీససోయి లేకుండా వ్యవహరిస్తు కాంట్రాక్టులు కమీషన్ల మీదనే దృష్టి పెట్టారన్నారు. త్వరలోనే కానాయపల్లి సమస్యను రాష్ట్రస్థాయిలో తీసుకెళ్తానని అన్నారు. ఎమ్మెల్యేఅవినీతి అక్రమాలు ఆధారాలతోబయటపెడతామని అన్నారు. నిర్వాసితుల సమస్యలపై మూడు రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందిచకపోవడం సరికాదని, రాచాల ఆరోగ్యానికి ఏం జరిగినా ప్రభుత్వమే బాద్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కానాయపల్లి గ్రామంలో ప్రస్తుతం 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ప్లాట్లు, ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ ఇచ్చి సీఫామ్ డబ్బులు అందరికి ఒకే విధంగా జమ చేయాలని గ్రామంలో నిర్వహించిన సోషియా ఎకానామిక్ సర్వేలో గ్రామానికి చెందిన చాలా మంది లబ్దిదారులు మిస్సయ్యారని అన్నారు. వారికి లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. కౌన్సిలర్ భరత్ భూషన్ మాట్లాడుతూ నిర్వాసితుల పేరు మీద మధ్యవర్తులు తప్ప ఎవరు బాగుపడలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని కోరారు. రాచాల ఆరోగ్యం రోజు రోజుకి క్షీణిస్తుందని ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యి చికిత్స చేసుకోవాల్సిందిగా వైద్యులు, పోలీసులు, నాయకులు సూచించా రాచాల తిరస్కరించారు. రాచాల దీక్షకు కొత్తకోట అఖిలపక్ష నాయకులు ధర్నా నిర్వాహించారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయడం కోసం బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 3రోజులవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేశారు. ఈ దీక్షలో అఖిలపక్ష నాయకులు బికృష్ణ, నారాయణ,సాయిరామ్, సర్పంచ్ విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర రెడ్డి, బోయేజ్, గొల్లబాబు, బీఎస్పీ నాయకులు మాసన్న, పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, శేఖర్ గౌడ్, స్వామి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**అయిజ,జనవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరమని ఈ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అబ్రహాం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకటపురం గ్రామానికి చెందిన రజియా అనే లబ్ధిదారికి స్వయంగా ఎమ్మెల్యేను వారి ఇంటి దగ్గరికి వెళ్లి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును వారికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కెసిఆర్ ఆపద్భాందవుడుగా ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు అందజేస్తున్న పెద్ద సహాయం అన్నారు. అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందని ఇందులో ప్రధానంగా ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది పేద ప్రజలకు బాసటగా నిలిచిందన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రైవేట్ ఆసుపత్రులలో పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టుకున్న వారు తన వద్దకి వచ్చి సీఎం సహాయనిధి కోరిన ప్రతి ఒక్కరికి ఈ నిధి ద్వారా ఎంతో కొంత తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. అంతకు ముందు మండలంలోని బింగిదొడ్డి గ్రామానికి చెందిన ఉప్పరి నగేష్‌కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 40 వేలు విలువ చేసే చెక్కు అందించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ వండో ఛైర్మన్ సంకాపురం రాముడు, వడ్డేపల్లి జడ్పీటిసి కాషాపురాజు, మాజీ ఆర్డీఎస్ ఛైర్మన్ సీతారాంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతురెడ్డి, ఎంపిటిసి వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, రవిరెడ్డి తదితర గ్రామాల ఎంపిటిసి సర్పంచ్‌లతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహాం

## అంగరంగా వైభవంగా లక్ష్మినర్సింహ్మా స్వామి కళ్యాణోత్సవం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 14, ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలం అప్పాజిపల్లి గ్రామంలోని అప్పద్రి శ్రీలక్ష్మి నర్సింహ్మా స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దంపతులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



**వృషభరాజుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే:** తాడూర్ మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేడాది వృషభరాజుల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై వృషభరాజుల బండ లాగుడు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి యేడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బండ లాగుడు పోటీలు నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.


వృషభరాజు బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**గద్వాల టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని కేశవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఓపెన్ కబడ్డి పోటీలు శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ ముఖ్య అతిథిగా హాజరై ఓపెన్ కబడ్డి పోటీలలో మొదటి టీమ్‌లకు టాస్ వేయడం జరిగింది. ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.కిశోర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి జాతర, సంక్రాంతి పండగను పురస్కరిచుకుని ఓపెన్ కబడ్డి టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. కబడ్డి క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ఐక్యతతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులతో గ్రామంలోని రైతులు, ప్రజలు అన్ని వర్గాల ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, ప్రభాకర్, కేసారం, ఏలియాజర్, ఆనంద్, వెంకట్రాములు, దగ్గుపాటి తిరుమల్, పెద్ద ఈశ్వర్, మునీశ్వర్, భాస్కర్, కార్తీక్, సంపత్, సురేష్, మెసేక్, జీవన్, వీరేష్, మల్లేష్, లక్ష్మన్న, హిజ్రాయిల్, ద్రావిడ్, పురుషోత్తం, బీసన్న, రవి, పాండు, విజయ్, కిశోర్, యువసైన్యం సభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి కమిటి సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


కబడ్డి ఆడుతున్న ఆర్. కిశోర్

## ఆయిల్ సీడ్ గోదామును పరిశీలించిన బీచుపల్లి ఆయిల్‌మిల్ డిప్యూటీ మేనేజర్

**అయిజ,జనవరి 14 ప్రభాతవార్త:** పట్టణంలోని గద్వాల రోడ్డు సమీపంలో చాలా కాలంగా వృధాగా ఉన్న ఆయిల్ సీడ్ గోదామును సింగిల్ విండో కార్యకలాపాలకు అవసరాలకు స్వాధీనం చేయాల్సిందిగా సింగిల్‌విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి మంత్రి నిరంజన్‌రెడ్డి, బీచుపల్లి ఆయిల్ మిల్ అధికారులు స్పందించారు. సింగిల్‌విండో కార్యకలాపాల్లో భాగంగా ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, విత్తనాలను రైతులకు అమ్మేందుకు ప్రస్తుతం ఉన్న గోదాము సరిపోవడం లేదని దానికై ప్రస్తుతం శిథిలావస్థితికి చేరిన గోదాము తమకు స్వాధీనం చేస్తే అందులో ఫర్టిలైజర్ ఇతరత్రా కార్యకలాపాలకు వినియోగించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి గతంలో సింగిల్ విండో అధ్యక్షులు వినతి పత్రం సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అయిజలో శిథిలావస్థలో ఉన్న ఆయిల్ సీడ్ గోదామును సింగిల్ విండో వారికి స్వాధీనపరుస్తూ దానికి అవసరమయ్యే మరమ్మతులు కూడా సింగిల్ విండో వారే చేయించుకుని ఆయిల్ ఫడ్ వారికి ఇచ్చే కిరాయిలో మినహాయించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే ఆయిల్ ఫెడ్ ఎండి సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీచుపల్లి ఆయిల్ మిల్ డిప్యూటి మేనేజర్ వెంకటేష్ దీన్ని స్వాధీన పరిచేందుకు శనివారం సందర్శించారు. తమ విన్నపాన్ని మన్నించి సింగిల్ విండోకు ఆయిల్ సీడ్ శిథిల గోదామును స్వాధీన పరచమని ఆదేశాలు జారీచేసిన మంత్రి నిరంజన్‌రెడ్డికి ఇందుకు సహకరించిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డికి అయిజ సింగిల్ విండో తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి తెలిపారు.


ఆయిల్ సీడ్ గోదామును పరిశీలిస్తున్న డిప్యూటీ మేనేజర్

## గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటా

**ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారు: ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ,జనవరి 14 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వారిని ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోచమ్మగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డి పోటీలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. కబడ్డి పోటీలలో గెలుపొందిన పోచమ్మగడ్డ తండా, దుబ్బ తండాలో జట్లకు రాఘవేందర్‌రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, గ్రామీణ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్‌నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు, సర్పంచ్ వరలక్ష్మి, పంతులు నాయక్, ఉపసర్పంచ్ లక్ష్మి వెంకట్‌రామ్, నాయకులు లక్ష్మణ్ నాయక్, శ్రీనునాయక్, నర్సింగ్‌నాయక్, మున్నా నాయక్, జయరాం నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, రమేష్ నాయక్, రమేష్‌గౌడ్, కొండల్‌యాదవ్, జగన్, చంద్రశేఖర్, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ఛైర్మన్

**వనపర్తి టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీ పీఈటీ మురళి ఆహ్వానం మేరకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భోగి మంట వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ఛైర్మన్ కోట్ల శిరీస రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులందరికి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారుజ ఎల్లప్పుడుకాలనీవాసుల ప్రేమానురాగాలు ఎల్లప్పుడు మాపై ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాలనీపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రేపటి నుండి జాతీయ క్రికెట్ క్రీడలు ప్రారంభం


మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి మురారి సోంశేఖర్‌రెడ్డి

**మల్దకల్,జనవరి 14 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టి20 జాతీయ స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి మురారి సోంశేఖర్‌రెడ్డి మీడియా ముందు వెల్లడించారు. జాతీయ క్రీడల్లో ఇతర దేశాల నుండి బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకతో పాటు 18 రాష్ట్రాల జట్లు పాల్గొంటాయని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు. భవిష్యత్ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ జాతీయ స్థాయిలో క్రీడా నైపుణ్యం సంపాదించే సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు, రిటైర్డ్ ఇంజనీర్ శ్రీనివాసులు, దాసు, ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, వార్డు కౌన్సిలర్ త్యాగరాజు డిటిడిసి నర్సింహులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం

**కొత్తకోట,జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామానికి చెందిన మంద మల్లేష్ వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు ఇటీవలె గాయపడ్డాడు. దీంతో అతని చెయ్యికి తీవ్ర గాయమైంది. శనివారం ఆకుటుంబాన్ని ఎంపీపీగుంతమౌనిక పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఫోన్‌లో సంప్రదించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాటవెల్లి పెద్దతాండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు బాబురెడ్డి, మన్యంకొండ, కృష్ణ కుమార్, శివచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఐకెఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఛైర్మన్



**అమరచింత,జనవరి 14 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఎఐకెఎస్ నూతన క్యాలెండర్ ను మున్సిపల్ ఛైర్మెన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ఆవిష్కరించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఎస్ఎ రాజు, తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాఘవేంద్ర, టి.రఘు లు కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆత్మహత్యలు చేసుకున్నా రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## యువత షాహీద్ భగత్‌సింగ్‌ను ఆదర్శం తీసుకోవాలి

**అమరచింత,జనవరి 14 ప్రభాతవార్త:** దేశ సేవకోసం పునరంకితమైన షాహిద్ భగత్‌సింగ్ ను నేటి యువత యువత ఆదర్శం తీసుకోని ముందుకు వెళ్లిలని డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బి.వెంకటేష్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్‌లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడలు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, ముగ్గుల పోటీలను సందర్భంగా జెండావిష్కరణ చేసి క్రీడాలను ప్రారంభించారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమేనని ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కెవిపీఎస్ నాయకులు, ఎస్ఈ శ్యామ్‌సుందర్, ఎస్.అజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రఘువా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు గాలి పటాలు అందజేత



**వనపర్తిటౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యలయంలో సంక్రాంతి పండుగ వేడుక నిర్వహించడం జరిగింది. వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు గాలిపటాలపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చిత్రపటం ముద్రించిన గాలిపటాలను చిన్నపిల్లలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఉత్సవంగా జరుపుకునే ఈ సంక్రాంతి సందర్భంగా అందరికి సుఖసంతోషాన్ని కలిగించే కలిగించాలని కోరుకుంట అందరు బాగుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్, కౌన్సిలర్ బ్రహ్మ, కంబలాపూర్ ఎంపీటీసీ ఎల్లస్వామి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుల దివాకర్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు మన్యంకొండ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణబాబు, సీనియర్ నాయకులు మన్యం యాదవ్, యాపర్ల రాంరెడ్డి, వేణుచారి, స్వామి, రామరాజు, వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, దిలీప్, నవీన్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 14 ప్రభాతవార్త:** భారతీయ జాతీయ రహదారి నిర్వహణ సంస్థ ఆవేశాల మేరకు ఈనెల 11నుండి 17వరకు వారం రోజుల పాటు 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించే కార్యక్రమంలో 4వ రోజు కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల మండలం శాఖాపూర్ టోల్‌ప్లాజా నుండి బైక్ ర్యాలీ ప్రోగ్రాం కందూర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్డాకుల ఎస్ఐ విజయ్‌కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు తగు సూచనలు భద్రత నియమాలను వివరించారు. 34వ జాతీయ భద్రతా వారోత్సవాలకి సంబందించిన కరపత్రాలను వారికి అందించారు. టోల్ ప్లాజా సిబ్బంది, టోల్ మేనేజర్ సంతోష్, రూట్ ఆఫీసర్ రాకేష్ గౌడ్, టోల్ రూట్ పెట్రోలింగ్ టీం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ పంపిణీ కార్యక్రమం



**అడ్డాకుల,జనవరి 14 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సూగూరు నరసింహ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన పేద ప్రజల ప్రభుత్వం బీఆర్ఎస్ రాష్ట్రం ఏర్పడినచాటి నుండి ప్రభుత్వ పరంగా గ్రామాలలో వ్యవసాయ మోటార్లకు ఉచిత కరెంట్, రైతు బంధు, రైతుభీమా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, కుర్వ గొల్లలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ, ఆసరా పెన్షన్, వృద్ధాప్య పెన్షన్లు, బాలింతలకు కేసీఆర్ కిట్టు ఎన్నో సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుంది. ప్రతి ఒక్కరు టీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉన్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతానే నిరుపేదలకు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని గ్రామ ప్రజలకు సూచించారు. ఇంటింటికి తిరుగుతూ క్యాలెండర్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ నరసింహచ ఎంపీటీసీ గణేష్, మాజీ ఎంపీపీ దయాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి, మంగరాయి వెంకటేష్, మందవీరస్వామి, శ్రీధర్, యాదయ్య సాగర్, తిరుపతి యాదవ్, యూత్ ప్రెసిడెంట్ శివ, దత్తాత్రేయ రెడ్డి, ఎస్.రాములు, మన్నెంకొండ, శ్రీనివాసులు, ఆంజనేయులు, పాండురంగ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు కొనసాగిన సింగిరెడ్డి తారకమ్మ జాతీయ క్రికెట్ టోర్నమెంట్

**వనపర్తి టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ క్రికెట్ టోర్నమెంట్ 3వరోజు కొనసాగింది. శనివారం మొదటి ఇన్నింగ్స్ యుగంధర్ లెవెన్ వర్సెస్ ఉమాయమా 11. యుగంధర్ లెవెన్ బ్యాటింగ్ ఎంచుకొని 15ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 90 పరుగులు చేయడం జరిగింది. రెండో ఇన్నింగ్స్‌లో ఉమా లెవెన్ 6.2ఓవర్లు ఒక్క వికెట్ నష్టానికి 94పరుగులు తీసి విజయం సాధించారు. రెండో మ్యాచ్ భరత్ లెవెల్ వర్సెస్ నగేష్ 11 ఇందులో బ్యాటింగ్ ఎంచుకున్న భరత్ లెవెన్ 15 ఓవర్ల 10వికెట్ల నష్టానికి 127 పరుగులు చేయడం జరిగింది. రెండో ఇన్నింగ్స్ నగేష్ లెవెన్ 15 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 120 పరుగులు చేయడం వీటిలో భరత్ 11 విజయం సాధించడం జరిగింది. బ్ల్యూ స్టార్ వర్సెస్ వీవీ డెవలపర్స్ మొదటి ఇన్నింగ్స్ 15ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 161 పరుగులు చేయడం జరిగింది. రెండో ఇన్నింగ్స్‌లో వీవీ డెవలపర్స్ 14.3ఓవర్లు 9వికెట్లు నష్టానికి 162 పరుగులు చేయడం జరిగింది. వీవీ డెవలపర్స్ విజయం సాధించడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పలుసరమేస్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, ఉంగ్లం తిరుమల్, ఆర్గనైజర్ పుట్టపాకుల మహేష్, సూర్యవంశం గిరి, జీవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

**◆మాజీ వ్యవసాయ మార్కెట చైర్మన్ లక్ష్మారెడ్డి**




ధ్యానం చేస్తున్న కమలుద్దీన్‌పూర్ గ్రామ యువకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి

**వనపర్తి టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కమలుద్దీన్‌పూర్ గ్రామంలో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఆధ్వ ర్యంలో ధ్యానం శిక్షణ తరగుతులు నిర్వహించినటుంల మాజీ వ్యవసాయ మార్కెటన కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి తెలి పారు. ధ్యానశిక్షణ ప్రశిక్షకులు గద్దె ఆంజనేయులు ఆధ్వర్యంలో 3రోజుల పాటు ధ్యాన శిక్షణ తరగుతులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. శ్వాస మీద ధ్యాస ఉంచడంతో మెదడు, గుండె శరీరంలోని భాగాలన్నీ సమతుల్యత పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలుపుతోందని అన్నారు. మానసిక ఒత్తిడిని జయించడంతో పాటు మంచి ఆలోచన సరళిని అలవాటు చేసుకుంటున్నారని అన్నారు. మూడు రోజుల శిక్షణ శిబిరంలో ధ్యానం నిర్మలీకరణం ప్రార్థన అనే విభాగాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు ఆయ న తెలిపారు. ధ్యాముద్రలో ఉంచడం వల్ల మనసులో చెడ్డ ఆలోచనలు దూరమవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు ధ్యానం వైపు దృష్టి సారించాలని అన్నారు. పోషక విలువలు గల పౌష్టికాహారాన్ని భుజిస్తూ తమ శరీరాన్ని తమ ఆధీనంలో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రోజు ధ్యానం చేయడం వలన మంచి విజయాలు సాధించిన వారవుతారని తెలిపారు. గ్రామంలో ధ్యాన శిక్షకుడు గద్దె ఆంజనేయులు శిక్షణలో సుమారు 50మంది నిత్యం ధ్యానం చేస్తూ జీవన సరళిలో మానసిక ప్రశాంతతను పొందుతున్నారని అన్నారు. ప్రశాంతమైన వాతా వరణంలో ధ్యానం చేయడం వల్ల గొప్ప శక్తి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హార్ట్ నెస్ సంస్థ సభ్యులు దీర్ఘా యువు, గ్రామంలోని యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కారాలకు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం



మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దమందడి,జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామా నికి చెందిన నిరుపేద అయిన రామగళ్ల రామస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మేగారెడ్డి మృతుని అంతిమసంస్కారాల కోసం రూ.5వేల ఆర్థిక సాయం పంపించగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, యాదయ్య చారి, డీలర్ నాగరాజు, నత్తిమన్నెం. బుద్వేష్ చారి, బాల కృష్ణగౌడ్, షఫి, మిద్దెరాంచందర్ తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలో నిరుపేదల ఆకలి తీర్చడంతో పాటు అంతిమ సంస్కారాల కోసం ఎంపీపీ మేఘారెడ్డి చేస్తున్న ఆర్థిక సహాయం పై మండల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్

**గద్వాల టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని జమ్మిచెడు మున్సి పాలిటీ పరిధిలోని 4వ వార్డు కౌన్సి లర్ నర్సింహులు కుమారుడు విష్ణు శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విషయ తెలుసుకున్న మున్సి పల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ శనివారం మృతుడి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి విష్ణు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఛైర్మన్ వెంట కౌన్సి లర్ టి. శ్రీను, శ్రీమన్నారాయణ, కృష్ణ, జమ్ము లమ్మ, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్‌కుమార్, బిఎస్ఆర్ పార్టీ నాయకులు రంజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**కెటిదొడ్డి,జనవరి 14 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట గ్రామా నికి చెందిన లబ్దిదారుడు సత్యమ్మ భర్త దౌలప్పగౌడ్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి క్రింద మంజూరైన రూ. 20 వేల చెక్కును అంద జేశారు. కార్యక్రమంలో మల్దకల్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండురంగ స్వామి గోదాదేవి కళ్యాణోత్సవం



స్వామి వారికి పట్టు వస్త్రసాలు, తలంబ్రాలు సమర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 14 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా శ్రీపాండు రంగస్వామి ఆలయం గోదాదేవి కళ్యాణోత్స వం సందర్భంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు,తలంబ్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోనూరు యాదగిరి, పూరీ బాలరాజు,మహిళా సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మీ, అనంత ఉమావతి,మంజుల ప్రవీ ణ్, కొంపల లక్ష్మీ, గుబ్బ శోభ, కందె అరుణ, నివేదిత, జిల్లా ఆర్యవైశ్య మహి ళా సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నం వసంత, నరేందర్, నిధి వైస్ చైర్మెన్ కొండూరు మంజుల పురుషోత్తం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గండీడ్,జనవరి 14 ప్రభాతవార్త:** గండీడ్ మండలం కప్లాపూర్ గ్రామంలో బ్యాగరి కిష్టయ్య పది రోజుల క్రితం చనిపోయిన సంగతి పరిగి మాజీ ఎమ్మె ల్యే వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డా. టి. రాంమోహన్‌రెడ్డికి తెలియ జేయగా వెంటనే వారి కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ. 5 వేలు ఆ కుటుంబానికి ఇవ్వమని ఇచ్చి పంపారు. వారికి గ్రామ తరపున ధన్యవాదాలు తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. ఆశన్న, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ మొగులయ్యగౌడ్, పి. రాములుగౌడ్, సత్తయ్యగౌడ్, వి. జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎస్.శేఖర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, కావలి లక్ష్మ య్య, హెచ్‌వెంకట్రాములు, బి.శాంతయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆంజనేయస్వామి మాలాధారణ ఇరుముడి



ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయస్వామి భక్తులు

**ఖిల్లాఘణపురం,జనవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో శనివారం హనుమాన్ మాలా ధారణ భక్తులు వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. జల్లా గట్టుపై స్వయంభుగా వెలసిన వీరాంజనేయస్వామికి మాలాదారణ కార్య క్రమం దశాబ్దాల కాలం నుండి కొనసాగుతున్నది ఆంజనేయస్వామి భక్తు లు 41రోజులపాటు కాషాయపు వస్త్రాలు ధరించి మండల దీక్షను తీసు కుంటారు. అయ్యప్ప స్వాముల మాదిరిగా శివ స్వాముల మాదిరిగా మండల దీక్షలో జల్లాగట్టు వీరాంజనేయ స్వామిని స్మరిస్తూ మాలాదా రణగావిస్తారు. వందలాది మంది భక్తులు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కఠోరదీక్షలు స్వీకరిస్తారు. సంక్రాంతి పర్వదినం భోగి రోజు ఆంజనేయస్వామి భక్తులకు ఇరుముడికార్యక్రమం బెస్తగేరి ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తుంటారు. జల్లా గట్టు వీరాంజనేయస్వామి బ్రహ్మోత్స వాల్లో మొదటి రోజు స్వామి వారిఅష్టోత్తర శతనామావళి అనంతరం ఉత్స వాల విగ్రహాలు, పాదుకలు,ఉద్దాలు ఆంజనేయస్వామి దీక్ష తీసుకున్న స్వాముల ఊరేగింపుతో అఖండ భజనలతో భోగి పండుగ సాయంత్రం వేళ జల్లా గట్టు స్వామి సన్నిధానికి చేరి ఇరుముడిని సమ ర్పించడం ఆనవాయితీగా మారింది. మాలాధారణ చేసిన ఆంజనేయ స్వా మి భక్తుల బంధువులు ఇరుముడి కార్యక్రమంలో ఆనందోత్స వాల మధ్య అట్టహాసంగా పాల్గొన్నారు.స్వామి వారిఉత్స వాల ఊరేగింపులో జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. భోగి రోజు రాత్రికి జల్లాగట్టు వీరాంజనేయ స్వామి సన్నిధానంలో ఆంజనేయస్వామి భక్తుల అఖండ భజనలు మారు మోగాయి. జల్లా గట్టువీరాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి రోడ్డు మార్గానికి మరమ్మత్తులుచేపట్టి వాహనాలరాకపోకలకు మెట్లదారికి ఇబ్బం దులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి

**◆క్రీడలతో మానసిక ఉల్లాసం: సర్పంచ్ లలిత చెన్నారెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్**



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**గండీడ్, జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద వార్వాల్ గ్రామంలో పిపిఎల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సంద ర్భంగా పెద్దవార్వాల్ ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభించారు. తొలిమ్యాచ్ యువసేన వర్సెస్ వార్వాల్ కింగ్స్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌కు గ్రామ సర్పంచ్ లలిత చెన్నారెడ్డి టాస వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత చెన్నారెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారావు, సింగిల్‌విండో డైరెక్టర్ బాల స్వామి, వీరన్న, వెంకట్ యాదవ్, పిపిఎల్ అధ్యక్షులు ప్రశాంత్, పిపిఎల్ ఉపాధ్యక్షులు శ్రీశైలం క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పతంగుల పండుగ



పతంగుల పండుగను నిర్వహించుకుంటున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరిం చుకొని కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ కేసీజీఎఫ్, వనితా ఆధ్వర్యంలో ఘనంగా పతంగుల పండుగను నిర్వహించారు. యాద్రాద్రి టౌన్‌షిప్‌లో నిర్వహించిన పతంగుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఐఈసీ అధికారి జూలూరి రమేష్‌బాబు హజరై క్లబ్ సభ్యు లతో కలిసి పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని వాసవీ, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో పతంగుల పండుగ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంద న్నారు.కార్యక్రమంలోప్రెసిడెంట్ చిదిరే శ్రీణివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరే శ్రీలక్ష్మి, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి,రీజినల్ చైర్మన్ ఇరువెంటి రమేష్, ఐపీసీ కలిమిచెర్ల రమేష్, నీల లింగం, సెక్రటరి జూలూరి సత్య నారాయణ,జోన్ చైర్మన్ పోల విజయ్‌కుమార్,జిల్లా బాధ్యులు గుగ్గిళ్ల శంకర్, దాచేపల్లి మనోహర్,వాసవీక్లబ్ సభ్యులు శివ, శ్రీనివాసులు, కొండూర్ కృష్ణయ్య, బాదంరఘు, గుబ్బ కిషన్, యాద శోభన్‌బాబు, జంగయ్య,పోలరాజేంద్రప్రసాద్, ప్రవళిక,ప్రణీత, కార్తీక్ సాయి ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ 14వ వార్డు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు ఇష్టమైన పండుగ సంక్రాంతి అని, ముగ్గుల పోటీలతో మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందు కు దోహద పడుతాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళల కు బహుమతులను ప్రధానం చేశారు. అదే విధంగా కల్వకుర్తి మండలం జీడిపల్లి తండా యువకులకు, కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ కాలని యువతకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను వరప్రసాద్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో 14వ వార్డు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ ఏజాస్, నాయకులు మునీర్, శివకుమార్, శ్రీకాంత్, ప్రశాంతి, పార్వతమ్మ, అలివేలు, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, ఆవ గణేష్, షఫీ, శివకృష్ణ, యువకులు రవీందర్‌నాయక్, మల్లేష్‌యాదవ్ ఉన్నారు.

## కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం

**● మారుమోగిన హరినామస్మరణ**

**● కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మర్రి**



గోదా రంగనాథస్వామి కళ్యాణంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి,జనవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆనందగిరి కొండపై వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వాల్లో ముఖ్య ఘట్టమైన గోదాదేవి కళ్యాణ మహోత్స వం శనివారం కన్ను ల పండువగా కొనసాగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు కళ్యాణ మహో త్స వంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోవింద నామస్మరణ మధ్యం కొనసాగిన కళ్యాణం ఆద్యంతం వైభవంగా కొనసాగింది. ప్రధాన అర్చకులు తిరుమల వెంకటాచార్యులు భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ ద్వాపర యుగం లో గోపికలు శ్రీకృష్ణ పరమాత్మున్ని చేరుటకు కాత్యాయిని వ్రతం ఆచరించి మోక్షసిద్ధి పొందారని చెప్పారు. అదేవిధంగా కలియుగంలో లోకకళ్యాణం కోసం శ్రీగోదాదేవి అమ్మవారు ధనుర్మాస వ్రతాన్ని 30 రోజులపాటు ఆచ రించి రోజుకో పాశురం చొప్పున 30 రోజులు పాశురాలు పాడి 30వ రోజు శ్రీరంగనాథస్వామిలో ఐక్యమైందని చెప్పారు. ధనుర్మాస ముఖ్య ఉద్దేశం సకాలంలో వర్షాలు కురిసి చెరువులు నిండి పాడిపంటలు పుష్క లంగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భక్తితో శ్రీ గోదా దేవి ధనుర్మాస వ్రతం ఆచరించిందని వివరించారు. గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్స వానికి హాజరైన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రధాన అర్చకుల ఆశీర్వచనాలను స్వీకరించారు. గోదాదేవి కళ్యాణ మహోత్స వంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాలరాజ్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు బాలస్వామి, టిఆర్ఎస్ నాయకులు అనిల్‌గౌడ్, గంగనమోని కురుమయ్య,ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ కుబిరెడ్డి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కావలి నిరంజన్, కోశాధికారి కత్తె వెంకన్న, సభ్యులు రాజేందర్‌గౌడ్,కర్నాటి తిరుపతయ్య,ముద్దంమధుసూదన్‌రెడ్డి, హరికిషన్, ఇండ్ల శ్రీనివాసులు, నారాయణగౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**గట్టు,జనవరి 14 ప్రభాతవార్త:** గట్టు మండల పరిధిలోని అరగిద్ద గ్రామంలో శనివారం వాలీబాల్ టోర్నమెంట్‌ను గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి. రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ క్యామా వెంక టేశ్వర్లు, బిఆర్ఎస్ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంగడి బస్వరాజ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో గట్టు మండల కో ఆప్షన్ వాహబ్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎస్.రామునాయుడు, జి.బజారి, జయన్న, వీరేష్, పురుషోత్తంరెడ్డి, రఘుగౌడ్, కావలినరసింహులు,తిప్పన్న, వార్డు మెంబర్ గూడుసాబ్, శ్రీనివాసులు, రామ్‌రెడ్డి, కుమ్మరి నర్సి oలు, షఫి,భీమరాజు, కోళ్ల తిమ్మప్ప,వీరేష్‌కుమార్,రఫి,షకీల్,మైబు,సుమంత్,వీరేష్, గంగి మాన్, దొడ్డి వెంకటన్న, నవీన్‌చారి, క్రీడాకారులు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్తు



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:** క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, క్రీడల వల్ల శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని కల్వకుర్తి పట్టణంలోని బాలుర పాఠశాల ఆవరణలో కల్వకుర్తి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టోర్న మెంట్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయని, ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ తగ్గిపో యిందని,శ్రమను పెంపొందించడంలో క్రీడలు ఎంతో తోడ్పడుతాయన్నా రు. కల్వకుర్తి నియోజకవర్గంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని క్రీడా పోటీలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంద న్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాన్‌వాజ్‌ఖాన్, కౌన్సి లర్ గోరటిశ్రీనివాసులు, మాజీవైస్ ఎంపీపీ పర్వతాలుగౌడ్, నాయ కులు వెంకటేష్, దున్న సురేష్, శివ, క్రీడాకారులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయాన్ని అందజేస్తున్న కెంగూరి శ్రీకాంత్‌యాదవ్

**దేవరకద్ర,జనవరి 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌లో శనివారం మృతుడి కుటుంబానికి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ ఆర్థికసహాయం అందజేశారు. కోయిల్‌సాగర్‌లో బీఆర్ఎస్ రైతు సమ న్వయ కమిటి అధ్యక్షుడు కావలిఅంజనేయులు సోదరుడు కావలి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్,యంపీటీసీ వీరమ్మ,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌లు ఆ గ్రామానికి వెళ్ళి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మృతుడి కుటుం బానికి ఆర్థికసహాయం అ ందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాచాల ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు



రాచాల ఆమరణ దీక్షకు మద్దతు తెలుపుతున్న డి.నారాయణ, మండ్ల దేవన్న నాయుడు

**వనపర్తి ప్రతినిధి,జనవరి 14 ప్రభాతవార్త:** కానాయపల్లి శంకరంసముద్రం రిజర్వాయర్ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం వనపర్తి జిల్లాకొత్తకోట బీసీపొలిటికల్ జేఏసీచైర్మెన్ రాచాల యుగంధర్‌గౌడ్ చేపట్టిన ఆమరణ దీక్ష 3వరోజు కొనసాగింది. ఈ దీక్షకు బీసీ ఆశాజ్యోతి డి.నారాయణ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కానాయపల్లి నిర్వాసితుల పునరావాసలో భాగంగా ప్రభుత్వం వెంటనే 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మహేందర్ నాయుడు, అంజన్న యాదవ్, శేఖర్ గౌడ్, స్వామి నాయుడు లు ఉన్నారు.

## బాధితులకు పరామర్శ

**● మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ఎమ్మెల్యే ఆల**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న భూత్పూర్ మున్సి పల్ పరిధిలోని 10వ వార్డుకు చెందిన అప్సర్ తల్లి ముంతాజ్ బేగంను దేవరకద్ర ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం వారికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందిం చాలని డాక్టర్‌లను కోరారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నేహ సన్‌షైన్ ఆసుపత్రిలో మోకాలుకు సంబంధించిన ఆపరేషన్ కోసం చికిత్స పొందుతున్న భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన శ్రీధర్‌శెట్టిని పరామర్శించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ నిర్వ హించి అతనికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను కోరారు. ఎమ్మెల్యే ఆల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు.



శ్రీధర్‌శెట్టిని, ముంతాజ్‌బేగంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేఆల

## 17న మాతశ్రీ తుల్జాభవాని గిరిజన సామూహిక పూజలు



**బిజినేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉడుగుల కుంట తండాలో ఈనెల 17న మంగళవారం తండాలోని అన్ని గిరి జన కుటుంబాలు, సామూహికంగా మాతా శ్రీ తుల్జాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ కాట్రావత్ చందులాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన మాతా శ్రీ తుల్జా భవాని మాతకు ప్రత్యేకంగా అన్ని కుటుంబాల వారు తండాలో ప్రత్యేక తుల్జాభవాని పూజలు గిరిజన సంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్య క్రమానికి వివిధ ప్రాంతంలోని గిరిజన, బంజారా నాయకులు, ప్రజాప్రతినిధులు, తండాలోని అన్ని కుటుంబాల గిరిజన కులస్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని చుట్టుపక్కల గిరిజన తండావాసులు, నాయకులు, అధికారులు హాజరై అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని కోరారు.

## పరిగి అభివృద్ధికి కలిసి పనిచేద్దాం : కెఎంఆర్



బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

**గండీడ్, జనవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సల్కర్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 100మంది బిఆర్ఎస్ పార్టీ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, అభివృద్ధిలో భాగం కావాలని శనివారం పరిగి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగింది. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, గ్రామసర్పంచ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీచుపల్లి కోదండ రామాలయంలో ముగిసిన అధ్యయన మహోత్సవాలు



కోదండ రామాలయంలో స్వామివారి కళ్యాణం జరిపిస్తున్న అర్చకులు

**ఇటిక్యాల, జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామా లయంలో నాలుగు రోజులపాటు జరిగిన అధ్యయన మహోత్సవాలు నేటితో ముగిశాయి. శనివారం నాలుగోరోజు సుప్రభాతసేవ, ప్రబంధ పారాయణం, తీర్థప్రసాద గోష్టి, శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణాన్ని అర్చకులు భువనచంద్రచార్యులు, దినకరన్ చార్యులు, దత్తుస్వామి, వెంకటస్వామిల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణోత్సవంలో మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు, నాగేశ్వర్‌రెడ్డి, వారి కుమార్తెలు, అల్లుళ్ల స్వామివారికి పట్టువస్త్రాలు, మాంగళ్యం సమర్పించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

**కోయిల్‌కొండ, జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజునాయక్ తండా గ్రామ పంచా యతీలో సంక్రాంతి సంబరాలలో భాగంగా శనివారం తండాలోని ఆర్ఎన్‌టి వెల్ఫేర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం తండాలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని సంఘ సభ్యులు తెలిపారు. ముగ్గుల పోటీలలో తండాకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చూపరులను ఆకట్టుకునే విధంగా రంగు రంగుల రంగ వల్లికలను తీర్చిదద్దారు. రంగవల్లికలను చూసి తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. రాజునాయక్ తండాకు సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. రంగవల్లుల పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో తండా నాయకులు కె. చంద్రశేఖర్ నాయక్, ఎం.రామునాయక్, ఎల్‌సి తానాజీ, కిషన్‌నాయక్, వి.బలరాంనాయక్, టీచర్ రవిందర్ నాయక్, టీచర్ ఆర్.నారాయణనాయక్, ఎల్‌సిఅంజలీదేవి, టీచర్ వి.గాయత్రిదేవి, తండా వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన స్వాములు



ఇరుముడులు కట్టుకుంటున్న అయ్యప్పస్వాములు

**మూసాపేట, జనవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రంలో కాశినాథ్ గురుస్వామి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించి ఇరు ముడి కట్టుకుని శబరిమలకు అయ్యప్పస్వాములు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు వినాయక, కుమారస్వామిలకు పంచామృతాభిషేకాలతో పాటు అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు. అయ్యప్పస్వాములు గౌతమ్ గురుస్వామి, రాములు గురుస్వామి, చరణ్‌స్వామి, రఘునాథ్‌రెడ్డి స్వామి, చిన్నస్వామిలు ఇరుముడి కట్టుకుని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో సంకల్పసిద్ధ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఎన్. తిరుపతయ్యగౌడ్, రాఘవేందర్, శివ, జానకి రాముడు, శ్రీకాంత్, సంతోష్, విజయ్, శివస్వాములు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు పట్టణ కమిటీ ఏర్పాటు

**కొత్తకోట, జనవరి 14 ప్రభాతవార్త:** సీఐటీయు పట్టణ కమిటీని శనివారం జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా నరసింహ, ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారి సాయికుమార్, సలహాదారులు బాలకృష్ణ, మధులను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారితో పాటు మరో 40మందిని కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా భోగి సంబరాలు

**▸▸ రంగవల్లులతో కళకళలాడిన ఇంటి ఆవరణలు ▸▸ భోగి మంటలతో సంబరాలు**



భోగి మంటల్లో పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ , కాలనీవాసులు

**దేవరకద్ర, జనవరి 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శనివారం సంక్రాంతి బోగి పండుగ సంబ రాలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇళ్ళ ముందు రంగురంగుల రంగువల్లికలతో మహిళలు ముగ్గులు వేసి ఇంటి ఆవరణలను సర్వాంగ సుంద రంగా అలంకరించారు. ముగ్గుల మద్య బొడ్డెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలకూడళ్ళలో బోగి మంటలు వేశారు. సాంప్రదా యరీతిలో ఈ పండుగ వ్రత వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేక వంటకాలు చేసి పండులను ఆనందోత్సాహాల మద్య జరుపుకొ న్నారు. ఆడపడచులంతా పుట్టిళ్ళకు తరలి రావడంతో ప్రతి ఇల్లువారి తో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులను అందజేశారు.

**పెద్దమందడి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మొదటిరోజు జరు పుకునే బోగి పండుగను గ్రామాల్లో ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. తెల్లవారు జామునే భోగి మంటలను ఏర్పాటు చేసి పండగ ప్రాసస్త్యాన్ని చాటిచెప్పారు. నువ్వుల రొట్టెలు చేసి భగవంతుడికి నైవేద్యంగా సమర్పించారు. సాయంకాలం చిన్నారి బాలబాల్లినఎ రేగుపండ్లు, పూల శనగలు, పైసలతో చిన్నారుల తలపై పోశీ ఆశీర్వదించారు. భోగి పండగ రోజు భోగిపళ్లతో చిన్నారులను ఆశీర్వదిస్తే ఆయు రారోగ్యాలతో కలకాలం ఉంటారని భావించి మహిళలు ఎంతో భక్తిశ్రద్దలతో చిన్నారులకు భోగి పండ్లను పోసీ ఆశీర్వదించారు.

**వనపర్తి టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:** వెంగళ్‌రావు కాలనీ జంగిడిపురం లో ఘనంగా భోగి మంటలు వేసిన కాలనీవాసులు అచలపక్షఐక్యవేదిక అధ్యక్షులు సతీష్‌యాదవ్ పాల్గొన్నారు. వెంగళరావు కాలనీలో పీఈటీ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి, భోగి మంటల కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని భోగిమంటలు వేస్తూ సంప్రదాయబద్దంగా పూజలు చేసి చలికాచుకోవడం జరిగింది. కార్య క్రమంలో కాలనీ పెద్దనాయకులు, యువకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం జంగిడిపురం కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వేసిన భోగి మంటల కార్యక్రమానికి కౌన్సిలర్ శ్రీధర్ తో పాటుకాలనీ మాజీ కౌన్సిలర్ అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కాలనీ పెద్దలు మాజీ కౌన్సిలర్ జంగిడి బుచ్చన్న, సదానంద్‌గౌడ్, రామన్‌గౌడ్, యువకులు శివ, సంతోష్ తో పాటు జంగిడిపురం కాలనీలోకురుమయ్య, మద్దిలేటియాదవ్, మధుసూదన్, సుధాకర్, సూర్య, శేఖర్ రెడ్డి, బాలస్వామి, రామ్‌రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారీ వీధిలో:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని శనివారం బ్రహ్మంగారీ వీధి ప్రజలు భక్తి శ్రద్దలతో కాలనీవాసులు పెద్దఎత్తున భోగి మంటలు కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆచారంగా వస్తున్న సాంప్రదాయాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వనపర్తి జిల్లా ప్రజలకు ఆరురా గ్యోలు, అష్టఐశ్వర్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పి.బ్రహ్మచారి, పరమేశ్వరచారి, సంతోష్, శ్రీనివాస్, సత్యనారాయణ, భాస్కర్ చారి, వెంకట్‌స్వామి, సువర్ణ, కళావతి, నారాయణమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:** యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా బోగి మంటల కార్యక్రమాన్ని శనివారం ఉదయం కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆడపడుచులందరు పెద్ద ఎత్తున ముత్యాల ముగ్గులు వేసి భోగి మంటల కోసం కట్టెలను పేర్చి మంటల చుట్టు ఆహ్లాదకరంగా దాండియా మరియు నృత్యాలు చేస్తూ బోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో వైష్ణవి అపార్ట్‌మెంట్ వాసులు, కాలనీ వాసులు, యూత్ ఫర్ సేవా వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం, జనవరి 14 ప్రభాతవార్త:** నేటితో కష్టాలు బాధలు భోగిమంటల్లో పీడలన్నీ మటు మాయం కావాలని కొత్త అందాలు సంతోషాలు వెల్లివిరుస్తూ భోగభోగ్యాలు జీవితాల్లోకీ తీసుకురావాలని కోరుకుంటూ చెరుకులోని తీయదనం పాలలోని తెల్లదను పతంగులలోని రంగుల ఆనందం కలిసి ప్రపంచ వ్యాప్తంగా శాంతి సుఖసంతోషాలతో జీవితాలు వెలిగిపోవాలని ప్రజలు కోరుకుంటూ ఇంటి వాకి లిలో రంగుల హరివిల్లులు మిరుమిట్లు కొలిపేలా రకరకాల ముగ్గులతో ఆడపడుచులు ఇంటిని అలంక రిస్తూ భోగి పండుగను జరుపుకున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇండ్ల మందు రంగు రంగుల హరివిల్లులు దర్శనమిస్తు ముచ్చట గొలిపేలా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**కొత్తకోట, జనవరి14 ప్రభాతవార్త:** మండలంలోని ఊరూర ఘనంగా భోగి పండను నిర్వహించుకున్నారు. గ్రామాలల్లోని వేకువజామునే మహిళలు ఇంటి ముందు రంగవళ్లులు వేశారు. మరికొందరు మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలను పిండి వంటలు చేసుకోని సంబరాలను జరుపుకున్నారు. ఛత్రపతి వాకింగ్ సన్‌రైజర్ వాకింగ్ టీం సభ్యులు భోగి మంటు కాచుకున్నారు.

**మల్దకల్, జనవరి 14 ప్రభాతవార్త:** మల్దకల్ మండలంలోని పలు గ్రామాలలో శనివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటి ముంగిట అందమైన రంగవల్లులు అద్ది వాటిపై గొబ్బెమ్మల ఉంచి మహి ళలు పూజలు నిర్వహించారు. భోగి పండగ సందర్భంగా భోగి మంటలు వేస్తూ చలి కాచుకున్నారు. ఈ సందర్భంగా మల్దకల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగే సంక్రాంతి పండగ సందర్భంగా పలు గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



భోగి మంటలు కాచుకుంటున్న కాలనీవాసులు



భోగి మంటలు కాచుకుంటున్న వాకింగ్ టీం సభ్యులు





ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న ఎంపీపీ గుంత మౌనిక



ముగ్గులు వేస్తున్న మహిళ





చిన్నారులకు భోగి పళ్లతో ఆశీర్వదిస్తున్న దృశ్యం

# ప్రశాంతంగా ముగిసిన ఓపెన్ కబడ్డీ పోటీలు

**ఇటిక్యాల, జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సంక్రాంతి పండగ సందర్భంగా 12,13 రెండు రోజుల పాటు ఉత్కఠ భరితంగా సాగిన ఓపెన్ టు ఆల్ కబడ్డి పోటీలు రెండవ రోజు శుక్రవారం అర్ధరాత్రి ప్రశాంతంగా ముగిసినట్లు నిర్వా హకులు తెలిపారు. మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన విదేశాలలో స్థిరపడిన సోమనాద్రి తన తల్లి జ్ఞాపకార్థం పోతురాజు శంకరమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీలను నిర్వహించగా ఈ పోటీలో పాల్గొనేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల నుండి సుమారు 66 కబడ్డి జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. రెండు రోజులపాటు కొన సాగిన కబడ్డి పోటీలలో గెలుపొందిన జట్లు వనపర్తి జిల్లా కంచి రావుపల్లి గ్రామజట్టు మొదటి బహుమతి రూ. 25 వేల,116లు,



గతంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో స్వర్గీయ బంగా లక్ష్మణ్ కలిసిన ఫొటోను బంగారు శృతికి జ్ఞాపకంగా బహూకరిస్తున్న నిర్వాహకులు సేవాదళ్ సభ్యులు



రెండవ బహుమతి మూలమళ్ల గ్రామజట్టు రూ.15,116లు, మూడ వ బహుమతి జట్టు రాజోళి గ్రామ జట్టు రూ. 10,116లు, నాలుగో బహమతి పెబ్బేరు మున్సిపాలిటీ జట్టు 5,116ల చొప్పున, అలాగే ట్రోఫీలను గెలుపొందిన జట్లకు బిజెపి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, కేంద్ర సినిమాటోగ్రఫీ సభ్యురాలు గీత మాధురి, నడిగడ్డ రైతు హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జి. రంజిత్ కుమార్, స్థానిక ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ రవి వారి చేతుల మీదుగా గెలుపొందిన నాలుగు జట్ల క్రీడాకారులకు బహుమతులను అందజే శారు. ఈసందర్భంగా బిజెపి నాయకురాలు బంగారు శృతి మాట్లా డుతూ పోతురాజు శంకరమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో సోమనాద్రి ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీ యమన్నారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిం చాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. పాల్గొన్న జట్లకు చక్కటి భోజన వసతి కల్పించడం పట్ల శంకరమ్మ సేవాదళ్ సభ్యులు నిర్వాహకులను బంగారు శృతి అభినందించారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు జరిగే కబడ్డి పోటీలకు మూడు రాష్ట్రాల నుండి 66 కబడ్డి జట్లు పాల్గొన్నాయని ప్రశాంతంగా కబడ్డి క్రీడలు కొనసాగడంతో సహకరించిన ప్రతి ఒక్కరికి శంకరమ్మ సేవా దళ్ సభ్యులు నిర్వాహకులు జి. అశోక్, మధుసూదన్‌గౌడ్, నాగ రాజు యాదవ్, దశరథం సాగర్, అబ్దుల్లా, సంపత్, అంజి, రాజేష్, సాగర్ అశోక్, యాదగిరి, వెంకటేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు శృతి తన తండ్రి స్వర్గీయ బంగారు లక్ష్మణ్ గతంలో ప్రధాని నరేంద్ర మోడీతో కలిసిన ఫొటోను జ్ఞాపకంగా ఆమె బహూకరించారు. ఇదే సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను, క్రీడాపోటీలు ప్రశాంతంగా కొనసాగించిన అంపైర్లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**శ్రీరంగాపురం, జనవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట గ్రామంలో భోగి పండుగ సంద ర్భంగా శనివారం గ్రామస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించి గ్రామ సర్పంచ్ టి.వెంకటేశ్వర్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ క్రీడలతో గ్రామీణ యువకుల నైపుణ్యాన్ని వెలికితీయవచ్చునన్నారు. క్రీడలు మానసిక ఉలా సానికి, శారీరక దారుఢ్యానికి ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. మన జాతీయ క్రీడ అయిన కబడ్డీని గ్రామాల్లో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమని, క్రీడలను క్రీడలుగానే చూడాలని, గెలుపో టములను సమానంగా భావించాలని అన్నారు. ప్రతి ఒక్కరు మానసిక ఉల్లాసానికి ఇటువంటి క్రీడల్లో పాలొ నాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివుడు యాదవ్, అబ్దుల్ ఖయ్యూం, మాసన్న, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.



కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ టి.వెంకటేశ్వర్ రెడ్డి